## అసత్య ఆరోపణలు మానుకోవాలి

కాటారం, జూలై 3 : పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల జడ్పీ చైర్మన్లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణీ రాకేశ్‌లపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి సూచించారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న జడ్పీ చైర్మన్లను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. అభివృద్ధిని జీర్ణించుకోలేక అసత్యపు ప్రచారాలతో పబ్బం గడుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎంపీటీసీ బాసాని రవి, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు రాజబాబు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, వెంకటస్వామి, రాజబాబు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★TSRTC వరంగల్-II డిపో నందు షిఫ్టుల వారిగా పని చేయుటకు పార్కింగ్ డ్రైవర్స్ Heavy Driving Licence తప్పనిసరి. సంప్రదించండి సెల్: 9963214996.
NTW-315001

★శ్రీ ఆర్ముఖ రెస్టారెంట్ & బార్ కరీమాబాద్, వరంగల్ యందు పని చేయుటకు వెయిటర్స్ వెంటనే కావలెను. సంప్రదించండి సెల్: 8008471686.
NTW-00

కావలెను

★వరంగల్ TSRTC బస్టాండ్ కార్గో సర్వీస్‌లో వర్క్ చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన వారు కావలెను. PF/ESI సౌకర్యం కలదు. సంప్రదించండి: 9885984914.
NTW-12784

REAL ESTATE

PLOT FOR SALE



★మీరు కాలుష్యం లేని ప్రాంతంలో Guest House ప్లాన్ చేస్తున్నారా? ఐతే రండి! 6 లక్షలకే 120 గజాలు అద్భుతమైన వాతావరణంలో, అరుదైన దేవస్థాలకు మధ్యలో G+1 బిల్డింగ్ కట్టిస్తాం. ఫోన్: 6309771255.
NT-315702

VEHICLES FOR SALE

MAHINDRA BOLERO MAXITRUCK PLUS 2WMDIPR BSIII/USED/2016 TS22T0365, TVS XL 100 / NEW / 2022 TR, HERO SPLENDOR PLUS IBS I3S / NEW / 2021 TR, HERO SUPER SPLENDOR PLUS / NEW /2021 TR, AL DOST RLS FSD BSIV/USED/2016 TS10UA8237, BAJAJ PULSAR 150 DTS-I (ABS) / NEW / 2020 TS03FA7623, BAJAJ PULSAR 150 CC / NEW / 2021 TR, TATA ACE FACELIFT HT BSIV/UESD/2018 TS27T2126,

KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

VEHICLES FOR SALE

BAJAJ PULSAR 220 BSVI/ NEW/ 2020 TS03FE3649, BAJAJ PULSAR NS 200 / NEW / 2020 TR, ASHOK LEYLAND DOST RLS FSD BS IV/USED/2017 TS04UC 0130, HONDA DIO/ NEW/ 2022 TR, HONDA CB SHINE/ NEW/ 2019 TS24C6408, TATA ACE FACE LIFT HT/USED/2017 TS29T1839, ASHOK LEYLAND DOST RLS FSD BS IV/ USED/ 2017 TS04 UC 0130, HERO PLEASURE PLUS / NEW / 2021 TR.

KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# పోడు పట్టాల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

- ఎరువుల కొరత రాకుండా చూడాలి
- వీసీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశం

భూపాలపల్లి రూరల్, జూలై 3 : పోడు భూముల పట్టాల పంపిణీ నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, సీఎంఆర్ రైస్, బీసీ కుల వృత్తులకు ఆర్థిక సాయం, గొర్రెల పంపిణీ, గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ అడవులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3 వేల ఇండ్ల చొప్పున గృహలక్ష్మి లబ్ధిదారులను ఎంపిక చేయాలని, జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చూడాలన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో వివరాలు తెలుపుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

### లక్ష్యం పూర్తి చేస్తాం..

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో జూలై మాసం చివరి వరకు 1700 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. వచ్చే 2,3 వారాల పాటు క్షేత్ర స్థాయిలో రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించి లక్ష్యం మేరకు పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే వివిధ సబ్సిడీలను వివరిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, జేసీ స్వర్ణలత, డీఎఫ్‌వో లావణ్య, డీఆర్డీవో పురుషోత్తం, డీఏవో విజయ భాస్కర్, డీపీవో ఆశాలత పాల్గొన్నారు.



పంట నష్ట పరిహారం చెక్కును అందిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి

## రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

**జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి**

మల్హర్, జూలై 3 : రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ అన్నారు. మండలంలోని నాచారంలో గత ఏడాది కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలకు మంజూరైన నష్టపరిహారం చెక్కులను సోమవారం రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతును రాజు చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. వడగండ్ల వానకు పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ. 13 వేల చొప్పున నష్ట పరిహారాన్ని మంజూరు చేసిందన్నారు. నాచారంలో 114 మంది రైతులకు రూ. 8.30 లక్షలు మంజూరైనట్లు హార్టికల్చర్ అధికారి రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు స్థానిక సర్పంచ్ రామయ్య, రైతులు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌కు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, జూలై 3: బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌కు జిల్లాలోని అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డీ సునీత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌కు 1, 5వ తరగతుల్లో ప్రవేశాలకు జూలై 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. భూపాలపల్లి జిల్లాలో 1వ తరగతిలో 41 సీట్లు, 5వ తరగతిలో 43 సీట్లు ఉన్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలు మించరాదని వివరించారు.

## రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలు

గణపురం, జూలై 3 : మండలంలోని బుర్రకాలయలగూడెంలోని ములుగు- పరకాల ప్రధాన రహదారిపై రెండు బైక్‌లు ఢీకొని పొన్నాల రాజేందర్ మమత, కీసరి రాజు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన పొన్నాల రాజేందర్ మమత దంపతులు గణపురం నుంచి తమ స్వగ్రామానికి వెళ్తున్నారు. మైలారం గ్రామానికి చెందిన కీసర రాజు తన ఎక్సెల్ బండిపై గణపురం వస్తున్నాడు. ఈక్రమంలో బుర్రకాలయగూడెం వద్ద రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు గాయపడ్డారు. వారిని భూపాలపల్లిలోని జిల్లా ప్రధాన ఆసుపత్రికి 108లో తరలించారు.

## ఒకరిపై కేసు నమోదు

గణపురం, జూలై 3 : మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవరావుపల్లి కాలనీలో ఇంటి బేస్‌మెంట్ ధ్వంసం చేశాడని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మ్యాక అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై కథనం ప్రకారం మాధవరావుపల్లి కాలనీలో గట్టు రవీందర్ తన ప్లాట్‌లో నిర్మించిన ఇంటి బేస్‌మెంట్‌ను గణపురం గ్రామానికి చెందిన బూర రమేశ్ ధ్వంసం చేశాడు. దీంతో రవీందర్ ఫిర్యాదు మేరకు రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## ఈ నెల 7న జాబ్ మేళా

కృష్ణకాలనీ, జూలై 3 : ఈనెల 7వ తేదీన భూపాలపల్లిలోని జిల్లా ఉపాధి, కల్పన శాఖ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి, కల్పన శాఖ అధికారి అరూరి శ్యామల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లిలోని శ్రీరామ సిటీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలోని బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లుగా 12 వేకెన్సీలు ఉన్నాయన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు 23 నుంచి 33 సంవత్సరాల మధ్య వయస్సు గలవారై ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 7న ఉదయం 11 గంటలకు తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు77024 57968, 98487 11767 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## జీపీ నిర్మాణానికి స్థల పరిశీలన

పలిమెల, జూలై 3 : పలిమెల జీపీ భవన నిర్మాణ స్థలాన్ని సోమవారం డీఎల్‌పీవో సుధీర్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ..జీపీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. సర్పంచ్ పుష్పలత, ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

## కోడిపందెం రాయుళ్ల అరెస్ట్

వెంకటాపురం(నూగూరు), జూలై 3 : మండల పరిధిలోని ముకునూరు పాలెం అటవీప్రాంతంలో కోడిపందెం స్థావరాలపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై కొప్పుల తిరుపతిరావు పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ట్రిపుల్ ఐటీకి 10 మంది మోడల్ విద్యార్థులు

ములుగురూరల్, జూలై 3 : బాసర ట్రిపుల్ ఐటీకి మండలంలోని బండారుపల్లి మోడల్ పాఠశాలకు చెందిన 10మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎన్ శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన వారిలో మామిడిశెట్టి రమ్యశ్రీ, వందన, చిలుక నక్షత్రసాయిని, కేలోత్ నీరజ, పిట్టల పరిణిత, అల్లెం రాజా, చిమ్మనబోయిన రష్మిక, ఎండీ సారా అఫ్నై, తోట సిరిస్పందన, పల్లె స్నితిక ఉన్నట్లు పేర్కొన్నారు.

### మహదేవపూర్ జడ్పీ పాఠశాల నుంచి..

మహదేవపూర్ : మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల విద్యార్థి జాడి శివకృష్ణ బాసర ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించాడు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని 5 మండలాల్లో శివకృష్ణ మాత్రమే ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని హెచ్‌ఎం సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

**పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్ట మధు**

మల్హర్, జూలై 3 : భూ సేకరణలో మిగులు భూములను తీసుకోవాలని రైతులతో కలిసి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు సోమవారం జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు వినతిపత్రం అందించారు. తాడిచర్ల, కాపురం 915 సర్వే నంబర్‌లో భూమిని పూర్తిగా తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని సీఎండీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, రైతులు బండి శ్రీను, పన్నల ఓదెలు, మొర సమ్మయ్య, గట్ల సత్యనారాయణ, యూనారాయణ, రామిడి మొగిలి తదితరులు పాల్గొన్నారు.



జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న పుట్ట మధు, రైతులు